క్లుప్తంగా

ధర్మారంలో కార్డన్ సెర్చ్

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ధర్మారం గ్రామంలో బుధవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు పరిశీలించారు. సరైన పత్రాలు లేని 20 బైక్‌లు, నాలుగు ఆటోలను సీజ్‌చేశారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు, సీసీ కెమెరాలు, సైబర్ నేరాలు, చట్టాలు వంటి వాటిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సిఐ శ్రీధర్, ఎస్‌ఐలు మదుసూధన్‌గౌడ్, రవికాంత్ రావ్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి



ఆందోళన చేస్తున్న పంచాయతీ కార్మికులు

రేగోడ్(మెదక్): పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన రేగోడ్‌లో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు జీతాలు ఇవ్వలేదని కార్మికులు ఊశయ్య, లింగమ్మ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వాటరమెన్ నసీమ్ ఖాన్, ట్రాక్టర్ డ్రైవర్ సంపత్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వానం ఇస్తున్న నిర్వాహకులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి పెద్దగొట్టిముక్లలో నిర్వహించనున్న మల్లన్న జాతరకు రావాలని బుధవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆయన నివాసంలో నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 20న మల్లన్న జాతరకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నవీన్, పీఏసీఎస్ డైరెక్టర్ వీరేశం, నిర్వాహకులు శ్రీనివాస్‌యాదవ్, ఆంజనేయులు, రామకృష్ణ, సత్యనారయణ, సాయికుమార్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు



నాగరాణికి బహుమతులు అందిస్తున్న విద్యార్థులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రమైన చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాలలో 11 ఏళ్లుగా విధులు నిర్వహిస్తూ, 317 జీఓ ప్రకారం బదిలీపై వెళ్లిన ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలు నాగరాణికి తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆమెకు పుష్పగుచ్చాలు, బహుమతులు అందజేశారు. అనంతరం హెచ్ఎం విఠల్ మాట్లాడుతూ.. నాగరాణి సేవలు మరువలేనివన్నారు. విద్యార్థులకు తనదైన శైలిలో స్ఫూర్తి నింపి, వారిని తీర్చిదిద్దడంతో ఆమె కృషి ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఆదినారాయణ, రుక్మిణి, రేణుక, రమేశ్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

కౌడిపల్లి(నర్సాపూర్): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడి తండ్రికి బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం చెక్కును ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కౌడిపల్లిలో బుధవారం అందజేశారు. మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మహేశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా అతనికి బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో రూ.2లక్షల ఇన్సూరెన్స్ డబ్బులు మంజూరయ్యాయి. దీంతో మృతుని తండ్రి కిష్టయ్యకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చెక్కును అందచేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, నాయకులు శ్రీధర్‌గుప్తా, రమేశ్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు సేవాలాల్



నార్సింగిలో సేవాలాల్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, తదితరులు

నిజాంపేట(మెదక్): గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి నిర్వహించారు. గిరిజనులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం రేణుక మాత ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల వారికి సీఎం కేసీఆర్ న్యాయం చేస్తున్నారన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో పది గుంటల భూమిని గిరిజన భవన్ కేటాయించడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ద రాములు, సర్పంచ్ అనూష, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అమర సేనా రెడ్డి, గేమ్ సింగ్, అరుణ్ కుమార్, ఎంపీటీసీ బాల్ రెడ్డి, మండల బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు

పెద్దశంకరంపేట(మెదక్): గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. బుధవారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి పేటలో నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని, ఆయన చూపిన సన్మార్గంలో అందరూ నడవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వీణ సుభాశ్‌గౌడ్, నాయకులు రాములు, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని నిర్మిస్తా: ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని కౌడిపల్లిలో సొంత నిధులతో నిర్మిస్తానని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మండలంలోని గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కౌడిపల్లిలో జగదాంబ, సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని సొంత నిధులతో నిర్మిస్తానని తెలిపారు. ఆలయానికి సీసీ రోడ్డు కోసం రూ. 20 లక్షలు మంజూరు చేస్తానన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాలకు సీసీరోడ్డు వేయించామని, బీటీరోడ్లు సైతం మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవిత అమర్‌సింగ్, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామాగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, శ్రీధర్‌గుప్తా, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

తూప్రాన్: లంబాడీ ఐక్యవేదిక లైవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ చిత్రపటానికి పూల మాల వేశారు. అనంతరం మహిళలు తమ సంప్రదాయ నృత్యాలు చేశారు. ఐక్యవేదిక జిల్లా కోఆర్డినేటర్ రాథోడ్ జైపాల్ నాయక్, నర్సంపల్లి, మల్కాపూర్ తండ ఇస్లాంపూర్ తండ, తిమ్మాయిపల్లికి చెందిన గిరిజన నాయకులు, మహిళలు పాల్గొన్నారు. ఇస్లాంపూర్‌లో బోనాలతో ఆకట్టుకున్నారు.

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని నార్సింగిలో బుధవారం సేవా లాల్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. తండాల నుంచి భారీగా తరలివచ్చిన మహిళలు సంప్రదాయ నృత్యాలు చేస్తూ ర్యాలీ తీశారు. ఆనంతరం గ్రామ శివారులోని సేవాలాల్ మహారాజ్ గుడిలో పూజలు నిర్వహించారు.

గిరిజనుల అభ్యున్నతికి కృషి : ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): గిరిజనుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నార్సింగి మండల కేంద్రంలో బుధవారం జరిగిన సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ సేవాలాల్ ఆశయసాధనకై కృషి చేయాలన్నారు. హైదరాబాద్‌లో రూ. 20 కోట్లతో బంజారాభవన్ నిర్మించిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. కార్యక్రమంలో నార్సింగి, చేగుంట ఎంపీపీలు, చిందం సబిత, శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సూజాత, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబు, పట్టణాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచులు చత్రియ, షరీఫ్, మల్లేశం, ఎంపీటీసీ సత్యనారాయణ, ఉపసర్పంచ్ యోగి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లింగారెడ్డి, టెలికాం బోర్డు మాజీ సభ్యుడు రాజేశ్, పార్టీ యువజన విభాగం మండలాధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేగోడ్(మెదక్): మండలంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. పట్టిపొలం తండాలో బోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు పీర్యానాయక్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినం ప్రకటించాలని, గిరిజనుల అభివృద్ధికి ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పూజారి శంకర్, దుర్గా, విజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ 284 జయంతి వేడుకలు బుధవారం కనుల పండువగా నిర్వహించారు. మండలంలోని గిరిజన తండాల్లో బోగ్‌బండార్ పూజలు నిర్వహించి ర్యాలీలు చేపట్టారు. శివ్వంపేటలో సేవాలాల్ మహారాజ్‌కి పూజలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎస్‌ఐ రవికాంత్‌రావు, ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఎంఈఓ బుచ్చనాయక్, బీమ్లా సర్పంచ్ చెన్నానాయక్, తదితరులు ఉన్నారు.

చేగుంట(తూప్రాన్): చేగుంటలో సేవాలాల్ జయంతి నిర్వహించారు. మండలంలోని పలు తండాల నుంచి గిరిజనులు చేగుంటకు తరలి వచ్చారు. సేవాలాల్ జయంతి ర్యాలీని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధి రామాయంపేట తండా, కోమటిపల్లి తండాల్లో సేవాలాల్‌కు పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మున్సిపల్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, సుందర్‌సింగ్, సేవాలాల్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



రేగోడ్: పట్టిపొలం తండాలో..



శివ్వంపేటలో..



తూప్రాన్: నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు

రామాగౌడ్ ప్రజల మనిషి

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



పెద్దశంకరంపేటలో రామాగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీత పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్ దివంగత విగ్రాం రామాగౌడ్ ప్రజల మనిషి అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలో రామాగౌడ్ విగ్రహాన్ని ఆయన కుమారుడు మాజీ ఎంపీటీసీ విగ్రాం వేణుగోపాల్‌గౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో రామాగౌడ్ చేసిన సేవలను ఎనలేనివన్నారు. పెద్దశంకరంపేట మండల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీపంతులు, రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు ఆర్‌ఎన్.సంతోష్, కోఆప్షన్ సభ్యుడు యాదుల్ హుస్సేన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పొట్టులారీలపై కఠిన చర్యలు



సీజ్ చేసిన పొట్టు లారీ వద్ద అధికారి అఫ్రొద్దీన్

శివ్వంపేట(నర్సాపూర్): రోడ్డు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పొట్టులారీలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అఫ్రొద్దీన్ అన్నారు. ఇష్టారాజ్యంగా రోడ్డుపై వెళ్తున్న పొట్టు లారీలపై సాక్షి దినపత్రికలో పలుమార్లు కథనాలు ప్రచురితం కావడంతో జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు తూప్రాన్-నర్సాపూర్ హైవేపై బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న పొట్టు లారీలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు మహమ్మద్ అఫ్రొద్దీన్ అన్నారు. లారీల బాడీ కంటే అదనంగా ఇరువైపులా పొట్టు నింపి రవాణా చేస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తు చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా రోడ్డుపై తిరుగుతున్న పొట్టు లారీలకు కోర్టు 5 నుంచి 10 వేల వరకు జరిమానా విధిస్తుందన్నారు.

ఘనంగా స్వయంపాలన



నందిగామ గ్రామంలోప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన

నిజాంపేట(మెదక్): స్వయం పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం నిజాంపేట మండల పరిధి నందిగామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. డీ ఈఓగా అవంతిక, ఎంఈఓగా ఎస్‌కె రహిమత్, హెచ్‌ఎంగా అశ్వంత్, ఉపాధ్యాయులుగా భవాని శ్రీ, వైష్ణవి, శివకుమార్, దేవుడు, జగదీశ్, యశ్వంత్, తనీశ్, అటెండర్‌గా పవన్‌కుమార్ వ్యవహరించారు. కార్యక్రమాన్ని హెచ్‌ఎం నాగలక్ష్మి, టీచర్లు నాగలక్ష్మి, రాజయ్య, ఉమారాణి పర్యవేక్షించారు.

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని మల్లంపేట ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పాలన నిర్వహించారు. డీఈఓగా మహేశ్, ఎంఈఓగా సురేందర్, హెచ్‌ఎంగా స్రవంతి విధులు నిర్వహించారు. హెచ్‌ఎం రజాక్, టీచర్లు లక్ష్మయ్య, సతీష్, రాజి రెడ్డి, వసంత, జ్యోతి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఎమ్మెల్యే బోనం సమర్పణ

చిన్నశంకరంపేట(మెదక్): రేణుక ఎల్లమ్మకు మెదక్ ఎమ్మెల్యే బోనం సమర్పించారు. బుధవారం మండలంలోని సూరారం గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అమ్మవారికి బోనం సమర్పించి పూజలు చేశారు. బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీరజ, జెడ్పీటీసీ పట్లోరి మాధవి తదితరులు పాల్గొన్నారు.

సైకత లింగార్చనలో భాగస్వాములు కావాలి

పెద్దశంకరంపేట(మెదక్): మహాశివరాత్రి నాడు సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాదీ గ్రామ శివారులోని శ్రీజ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో సైకత లింగార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీఠం వ్యవస్థాపకుడు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. బుధవారం ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శివరాత్రిని పురస్కరించుకొని 368 రకాల 18 కోట్ల దివ్య ఔషధ పత్రాలతో 320 టన్నుల ఇసుకతో 233 అంగులాలు(19.5) అడుగుల ఎత్తులో ప్రపంచంలో అతిపెద్దదైన సైతక లింగం ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ, మండల ప్రతినిధులు బొడ్ల ప్రకాషం, దాదిగారి గంగాధర్, కందుకూరి రవీందర్, వైస్ ఎంపీపీ లక్ష్మీ, సభ్యులు నర్సింలు, సిద్ధు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

తూప్రాన్: వెంకటాపురంలో శ్రీలలితా పరమేశ్వరి దేవీ ఆలయ వ్యవస్థాపకులు దేవీ ఉపాసకులు సోమయాజుల రవీంద్ర శర్మ కుమారుడు సాయిరామ శర్మ శోభకృత్ నామ సంవత్సర పంచాంగం బ్రహ్మ శ్రీ ఆకెళ్ళ జయకృష్ణ శర్మ సిద్ధాంతి బుధవారం ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ రాఘవేందర్‌గౌడ్, వేదపండితులు బ్రహ్మ శ్రీ జ్యోషి చంద్రకాంత శర్మ, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అధ్యాత్మికతతో పాటు సేవ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శలాక రాజేశ్వర శర్మ, ఆత్రేయ శర్మ, కాసుల వేణుగోపాల శర్మ, నందిగామ ఉదయ్ కుమార్ శర్మ, మొలుగు మధుసూదనరావు, కౌన్సిలర్ మామిడి వెంకటేష్, స్టేషన్ మాసాయిపేట సర్పంచ్ నర్సింలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపడుతాం



కాంట్రాక్టర్‌తో చర్చిస్తున్న వైస్ చైర్మన్ శ్రీనివాస్

తూప్రాన్: 13వ వార్డులో అభివృద్ధి పనులను నిర్వహిస్తారని మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని పాత మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న రోడ్డును అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో పాటు సీసీరోడ్డు, పావన్ హోటల్ పక్కన రోడ్డు విస్తరణతో పాటు సీసీ రోడ్డు, డ్రైనేజీ, బాల ఆంజనేయస్వామి ఆలయం ఎదుట రోడ్డుపై అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు మొత్తం వార్డులో రూ.77.50 లక్షల నిధులతో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం వార్డులోని కాలనీల్లో చేపట్టే అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్, కాంట్రాక్టర్‌తో పర్యవేక్షించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

ఘనంగా ముగిసిన వార్షికోత్సవాలు



నీలం మధును సన్మానిస్తున్న నాయకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో గ్రామ దేవతలైన పోచమ్మ, దుర్గమ్మల ఆలయ మొదటి వార్షికోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా చిట్కుల్ సర్పంచ్ నీలం మధు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ నాయకులకు నీలం మధుకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆలయాల అభివృద్ధికి రూ.15వేల విరాళం అందజేశారు. అమ్మవార్లకు ఘనంగా బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు స్వరూపవిఠల్, సోమక్కపేట్ సర్పంచ్ దంపతులు స్రవంతిలక్ష్మణ్‌లు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపసర్పంచ్ అక్షయ, నాయకులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యలపై కేసీఆర్ కుట్రపూరిత వైఖరి

మాజీ ఎంపీపీ వినోద అమృత్ రావు



ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ ఎంపీపీ వినోద

పాపన్నపేట(మెదక్): రైతు ఆత్మహత్యలపై సీఎం కేసీఆర్ దుర్మార్గమైన వైఖరిని అవలంబిస్తున్నారని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు వినోద అమృత్ రావు ఆరోపించారు. బుధవారం మండలంలోని కుర్తివాడలో ఆత్మహత్య చేసుకున్న కాదూరి వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న రైతుఆత్మహత్యలపై ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి స్పందించకపోవడం శోచనీయమన్నారు. రైతుబీమాను ఆత్మహత్య పరిహారంతో ముడిపెడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కుర్తివాడ రైతు ఆత్మహత్యపై ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ హైకోర్టుకు వెళ్తామన్నారు.

'కంటి వెలుగు' సద్వినియోగం చేసుకోవాలి

నిజాంపేట(మెదక్): మండలంలోని ధర్మారం పీఎచ్‌సీలో కంటివెలుగు శిబిరాన్ని ఏర్పాటుచేశారు. బుధశారం సర్పంచ్ గెరిగంటి అనూష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ రాజేందర్, ఎంపీటీసీ లహరి కిష్టారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు, పీహెచ్‌ఎస్ సత్తమ్మ, హెల్త్ సూపర్ వైజర్ ఉజ్వలరాణి, మెడికల్ ఆఫీసర్ సిద్దరాములు, ఆప్టోమేట్రిషన్ సాగర్, సంధ్య, ఏఎన్‌ఎం అనురాధ, కళ్యాణి, అంజలి, గ్రామ కార్యదర్శి నర్సింలు, బీఆర్‌ఎస్ నాయకులు, అంగన్ వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేటలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సంక్షిప్త వార్తలు

◆ **ఆహ్వానం**

వెల్దుర్తి(తూప్రాన్): పోచమ్మతల్లి విగ్రహ పునఃప్రతిష్ఠకు హాజరుకావాలని దామరంచ గ్రామస్తులు జెడ్పీటీసీకి బుధవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. మండలంలోని దామరంచ గ్రామంలో పోచమ్మతల్లి విగ్రహ పునఃప్రతిష్ఠ మార్చి ఒకటి నుంచి నాలుగు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు పలువురు ప్రముఖులకు అందజేశారు. దీంతో శివ్వంపేట జెడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్త రూ.51వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, శివ్వంపేట సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **రైతు ఉత్పత్తిదారుల కార్యాలయం ప్రారంభం**

కొల్చారం(నర్సాపూర్): కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామంలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం(ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ) కార్యాలయాన్ని సర్పంచ్ దమన్న గారి వీరారెడ్డి, సంఘం చైర్మన్ రెడ్డి గారి నరసింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో రంగంపేట పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశం, సీఈఓ రవి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ సాయిబాబా గౌడ్, మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

◆ **విద్యార్థుల్లో పోటీతత్వం ఉండాలి**

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పోటీతత్వాన్ని పెంచుకొని ఉన్నతంగా రాణించాలని సోమక్కపేట సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని కేజీబీవీలో పదో తరగతి విద్యార్థులకు తన తల్లి సుశీల జ్ఞాపకార్థం ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీజీవీబీ చిట్కుల్ శాఖ బ్యాంక్ మేనేజర్ చంపాలాల్, నాయకులు పాల్గొన్నారు.

◆ **తునికి మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా కుమార్**

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లి మండలం తునికి మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా చెల్లా కుమార్ ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ యాకుబ్ ఆధ్వర్యంలో చైర్మన్‌ను ఎన్నుకున్నారు. తునికి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో తొమ్మిది మంది డైరెక్టర్లు ఉండగా ఈనెల 13న ఎన్నికలు నిర్వహించారు. ఇద్దరు మహిళా డైరెక్టర్లు కుందలి బాలమణి, కొన్యాల వెంకటమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా ఏడుగురు డైరెక్టర్లకు ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడి ఎన్నిక బుధవారం నిర్వహించారు.

◆ **ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వం**

కొల్చారం(నర్సాపూర్): కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామంలో బుధవారం రాత్రి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రజా గోస -బీజేపీ భరోసాపై కార్నర్ మీటింగ్ నిర్వహించారు. గ్రామ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ సిద్ధిరాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా పార్టీ నాయకుడు సుభాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో సుభాష్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. సమావేశంలో జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశంగౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గయ్య, మండల అధ్యక్షుడు దయాకర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ **అవసరమైన మేరకు బోర్ మోటార్లు వాడాలి**

చిన్నశంకరంపేట(మెదక్): వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నందున రైతులు వ్యవసాయ బోరు మోటర్లను అవసరమైన మేరనే వాడాలని చినశంకరంపేట ట్రాన్స్‌కో ఏఈ సతీష్‌బాబు సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రైతులు తమ బోరు మోటర్ల వద్ద ఆటోస్టార్టర్‌లను ఆఫ్ చేయాలన్నారు. నీరు అవసరమైన మేరకే మోటర్లను వినియోగించాలన్నారు.